GCG1-5-TE

# శిష్యులనుగా చేయుడి: యేసు ప్రతీ క్రైస్తవునికిచ్చిన పిలుపు- కార్యక్రమం 5.

**అనౌన్సర్:** దీనిలోని ముఖ్యమైన అంశం ఏమిటి?

యేసు క్రీస్తు అమెరికా, కెనడా, మద్య అమెరికా, దక్షిణ అమెరికా, యూరపు, మద్య ప్రాచ్యం, ఆఫ్రికా, ఆసియా, ఫిలిప్పియన్సు, ఆస్ట్రేలియాలోని క్రైస్తవులు ముఖ్యంగా ఏంచెయ్యాలని కోరుతున్నాడు?

నాకు శిష్యులనుగా చేయుడని యేసు చెప్పెను. శిష్యులనగా ఎవరు? శిష్యులను ఎలా చెయ్యాలి?

దీనికి జవాబు చెప్పే అతిధి రబ్బీ గల్లాటి, మూడు వేల రెండొందల సభ్యులున్న చర్చికి పాస్టరు - నాలుగు ఉదయారాధనల సంఘం. ఈయన ఏడాదికి ఎనిమిది మందిని శిష్యులనుగా చేస్తున్నాడు. వారు వెళ్లి పలువురిని శిష్యులనుగా చేస్తున్నారు.

మీరు ఎన్నడూ ఎవర్నీ శిష్యులనుగా చేయకపోతే ఇప్పుడు చేయడం సాధ్యమేనా? తెలుసుకోవలసిన ఆచరణాత్మక అంశాలేమిటి?

ఈ అంశాలను నేటి జాస్ ఆంకెర్ బర్గ్ షో కార్యక్రమాన్ని తెలుసుకుంటారు.

*****

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాం. మన జీవితాల్ని ప్రభావితం చేస్తున్న అంశాల వివరాలను నేటీ కార్యక్రమంలో వివరించబోతున్నాం. ఉదాహరణకు, భూలోకంలో ఏడు బిలియనులకు మించిన

ప్రజలున్నారు, క్రైస్తవులమైన మనం 4.5 బిలియనుల ప్రజలకు యేసు ప్రభువంటే ఎవరో తెలియదని గుర్తించాలి. వారికి  చెప్పాలో యేసు తెలుపుతున్నాడు. దానిపేరు యేసు ఇచ్చిన మహా ఆజ్ఞ. మనంలోకంలోకి వెళ్లి సమస్త జనుల్ని శిష్యుల్ని చేయాలి. ఈ ఆజ్ఞతో పాటుగా "ఇదిగో, నేను సదాకాలము మీకు తోడుగా ఉందునని" యేసు ఇచ్చిన వాగ్దానాన్ని కూడా పరిశీలించబోతున్నాము. ఇది నిజంగా అద్భుతమైన వాగ్దానం . ఈ వాగ్దానం ఆదికాలంనుండి సంఘచరిత్రలో పరిశుద్ధులను ఎలా మార్చి ప్రభావితం చేసిందో నేడు ఈ కార్యక్రమంలో చర్చించుకుందాం.

ఈ రోజు మన మధ్యకు ఒక ముఖ్యమైన అతిథి వచ్చారు. రబ్బీ గల్లాటి ఎంతో ప్రసిద్ధిపొందిన బైబిలు బోధకుడు. దేవుని వాక్యపు మర్మములను ఎలా బోధించాలో ఈయనకు తెలుసు. రబ్బీ, ఈనాటి చర్చను ప్రారంభిస్తుండగా, ఈ విలువైన వాగ్దానాన్ని గురించి మీరు ప్రేక్షకులకు వివరించాలి. క్రీస్తు ఇచ్చిన మహా ఆజ్ఞకు కొన్ని సంగతులు జోడించి చెప్పడం కాదు. ఇది నిజంగా చాల ముఖ్యమైన అంశం. వివరించండి.

డా. రోబ్బి గల్లాటే:  మత్తయి సువార్త చివర్లో మహా ఆజ్ఞనిచ్చిన తర్వాత యేసు క్రీస్తు మనందరికీ ఈ ఆజ్ఞను లేక ఈ వాగ్దానాన్ని దయచేశాడు. "ఇదిగో, నేను యుగసమాప్తి వరకు మీతో ఉన్నాను". ఇక్కడ ఆసక్తికర అంశమేమంటే. ఈ వాక్యభాగాన్ని పరిశీలించిచూస్తే, వాగ్ధానం ఆజ్ఞకు జతచేయబడి ఉన్నది. వెళ్లి ప్రజలను నాకు శిష్యులుగా చేయమనే ఈ ఆజ్ఞను గురించి గతంలో పరిశీలించాం. గనుక యేసు క్రీస్తు, మీరు శిష్యులను చేసినపుడు నేను యుగాంతంవరకు మీకు తోడుంటానని చెబుతున్నాడు. యేసు దీన్ని యాదాలాపంగా చెప్పడం లేదని తలిపాను. దీన్ని గురించి అధ్యాయం చివరలో ఏదో యాదాలాపంగా చెప్పలేదు. శిష్యుల జీవితలను ఈ మాటఎంతగానో మార్చివేసింది. యేసు ఇచ్చిన మహా ఆజ్ఞలో ఉన్న తిరుగు లేని గొప్ప లక్షణమిది.

జాన్, ఇక్కడ ఆసక్తికరంగా ఆయన తన అధికారాన్ని గురించి మొదట చెబుతున్నాడు. 18 వ వచనంలో "పరలోకమందును, భూమి మీదను నాకు సర్వధికారం ఇయ్యబడినది" అన్నాడు. ఆ తర్వాత తన సన్నిధిని గురించిన వాగ్దానంతోటి ముగించాడు. ఈ మాటనే ఆయన ఇక్కడ చెబుతున్నాడు . మీరు ఎక్కడికి వెళ్ళినా నేను తోడుంటానన్నాడు. దీనిని వినిన శిష్యులు ఎలా స్పందించారనేసంగతి ఆలోచించండి ఇక్కడ పన్నెండు గురు పామరులను చూస్తున్నాము. రక రకాల వృత్తులలో ఉన్న వీరందరూ ఇప్పుడు యేసు క్రీస్తును వెంబడిస్తున్నారు. ఆయనతో కలిసి జీవించారు. ఆయన బోధలను వింటున్నారు . ఆయన అద్భుత క్రియలు చేయగా వీరు చూస్తున్నారు. యూదులు ఆయనను నిదించడాన్ని చూశారు. వారు సమస్తాన్ని చూశారు. ఇప్పుడు, యేసు, నేను మిమ్ములను విడిచి వెళుతున్నానని చప్పాడు. ఇప్పటివరకు శిష్యులు ఈ విధంగా చెప్పారని నేను తలుస్తున్నాను- "యేసూ! నీవు లేకుండా మేమీ పనిని చెయ్యలేము. నువ్వున్నప్పుడే మేము ఎంతో కష్టపడాల్సి వచ్చింది, నువ్వు లేకుండా ఈ పనిని ఎలా చెయ్యగలం?".

శిష్యరికంలో నాలుగు రకాలుగా అభివృద్ధి చెందడం గురించి యేసు క్రీస్తు బైబిలులో మనకు తెలిపాడు. వాటిని మీకు చెబుతున్నాను. మొదటి పని ఇది. యేసు చేశాడు, శిష్యులు దాన్ని చూశారు. కొండపైన ప్రసంగం సందర్భంలో దీన్ని గమనించగలరు, యేసు తనను వెంబడించమని శిష్యులను పిలిచాడు. యేసు దేవుడ్ని వాక్యాన్ని బోధిస్తుండగా ప్రజలతో పటుకూర్చుని విన్నారు. తర్వాత కొంచం ముందుకెళ్తే, రెండవ రకం అభివృద్ధిని బైబిలులో చూడగలం. యేసు అద్భుతం చేశాడు, శిష్యులు సహాయపడినారు. ఆయన ఐదువేల మందికి, నాలుగు వేల మందికి భోజనం పెట్టడం గురించిన కథను గుర్తుచేసుకోండి. యేసు క్రీస్తు రొట్టెను విరచి, చేపలను పంచిపెట్టాడు. అయన వాక్యాన్ని భోదించి, "ప్రజలకు భోజనం పంచిపెట్టండి. చివర్లో మిగిలిన రొట్టెలను చేపలను, బుట్టలలో సేకరించమన్నాడు"- యేసు చేశాడు, శిష్యులు సహాయపడ్డారు.

ఐతే ఇక్కడొక మార్పు ఉన్నది, మీరు పని చేయాలి, ప్పుడు నేను మీకు సహాయపడతానని యేసు చెప్పడంలో మార్పు మొదలియింది. రూపాంతరకొండపై నుండి యేసు దిగి వచ్చినప్పటి సంగతి మీకు గుర్తున్నది కదా? ఆక్కడికి ఒక తండ్రి రోగియై యున్న తన కుమారుని తీసుకువచ్చి "నేను నీ శిష్యుల వద్దకు నా కుమారుని తీసుకు వచ్చితిని గాని, వారు వానిని బాగుచేయలేక పోయారు, నీవైనా బాగుచేయుము" అని అడిగాడు. యేసు "శిష్యులారా! వెనక్కెళ్లండి. రోగిని బాగుచేయమని ఇతడు అడిగాడు. బాగుచేయగలను, నమ్మమన్నాడు". యేసు సహాయపడినాడు. శిష్యులకు సహాయం కావలసి రాగా యేసు సహాయపడ్డాడు.

చివరి అభివృద్ధిని గమనించండి. శిష్యులు పనులు చేశారు, యేసు క్రీస్తు చూశాడు. యేసు ఊరకే చూస్తూకూర్చోడని మనకు తెలుసు. ఇక్కడ కొంచం వెనక్కు తగ్గాడు. యేసు 70 మంది శిష్యుల్ని పంపినప్పటి సంగతి గుర్తున్నదా? దయ్యములను వెల్లగొట్టుటకు, నానామమున ప్రవచించుటకు మీకు ధికారమిస్తున్నానని చెప్పాడు. ఆ తరువాత వారు తిరిగి వచ్చి, "యేసూ, ఏమి జరిగిందో చెబితే నీవు మా మాటను నమ్మలేవు. నీవన్నదేనిజం, మేము బోధించి, ప్రార్థించి రోగుల్ని స్వస్థపరచామన్నారు".

సరే, క్రొత్త నిబంధన విశ్వాసులమైన మన జీవితాలలో యేసు క్రీస్తు ప్రభువు. ప్రతి నిత్యము క్రియ జరిగిస్తూనే ఉన్నాడు. ఆయన తన సన్నిధిని ఉంచుతానని చెప్పాడు. ఇప్పుడు శిష్యులకు బాధ్యత ఇవ్వబడినది. యోహాను 14:15-19 వచనాలలో ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవ విశ్వాసులందరినీ ప్రోత్సహించేలా యేసు క్రీస్తు చప్పిన చక్కని మాటలు వ్రాయబడి ఉన్నాయి. "మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు నేను తండ్రిని వేడుకొందును మీయొద్ద ఎల్లప్పుడు ఉండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను, అనగ సత్యస్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును. లోకము ఆయనను చూడదు , ఆయనను ఎరుగడు గనుక ఆయనను పొందనేరదు; మీరు ఆయనను ఎరుగుదురు. ఆయన మీతో కూడా నివసించును, మీలో ఉండును.

మిమ్మును అనాధలనుగా విడువను", అనిచెబుతూ, "మీ యొద్దకు వత్తును. కొంతకాలమైనా తరువాత లోకము నన్ను మరి ఎన్నడును చూడదు. అయితే మీరు నన్ను చూతురు. నేను జీవిన్చుచున్నాను గనుక మీరును జీవింతురు". 20 వచనం చాలా ముఖ్యమైనది, "నేను తండ్రి యందును, మీరు నాయందును,నేను మీ యందును ఉన్నామని ఆ దినమున మీరెరుగుదురు".

మత్తయి ఈ రహస్యాన్ని, తన సువార్త ప్రారంభంలోను అంతములోను పొందుపరిచి విశ్వాసులకు బోదిస్తున్నాడు. ఆ సువార్త ప్రారంభంలో మత్తయి మొదటి అధ్యాయంలోని కదా మీకు గుర్తున్నదా? ప్రభువు దూత ప్రత్యక్షమై, ఆయనకు "ఇమ్మానుయేలు అని పేరు పెట్టుదురు అనెను". పాతనిబంధన ప్రవచనం ప్రకారం ఇది జరిగింది. దేవుడు మనకు తోడని అర్ధము. దీన్ని సువార్త ప్రారంభంలోనే మత్తయి వ్రాశాడు. మత్తయి సువార్త చివరి వచనంలో, నేను యుగసమాప్తి వరకు సదాకాలం మీతో ఉన్నాననడంలో ఏమైనా ఆశ్చర్యం ఉన్నదా? మత్తయి సువార్త చివర్లో ఇది వ్రాయబడింది. నేడు క్రైస్తవవిశ్వాసులంగా ఇది మనకు ప్రోత్సాహానివ్వాలి. మన జీవితంలో ఏ పరిస్థితి వచ్చినా, ఎక్కడికి వెళ్ళినా, క్రీస్తు మనతోనే కాక, మనలో కూడా ఉన్నాడు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మన వ్యక్తిగత జీవితాలలో యేసు ఈ పని ఎలా చేశాడో తెలిపే కొన్ని ఉదాహరణలను చూపిస్తాం. మొదట, పాత నిబంధనలో దేవుడు మోషేతో ఎలా వ్యవహరించాడనే విషయాన్ని మనం పరిశీలించబోతున్నాం.

**డా. రోబ్బి గల్లాటే:** ఊ. మోషే దీనికి మంచి ఉదాహరణగా ఉన్నాడు. మోషేను గుర్తుచేసుకోండి. అతడు నత్తివాడు. సరిగా మాట్లాడలేడు. దేవుడు తనను ఉపయోగించుకోలేడనుకున్నాడు. ఎనభైఏళ్ళ వృద్ధుడు

అరణ్యం మధ్యలో ఉన్నాడు. "నీవు వెళ్లి ఫరోతో మాట్లాడమని" దేవుడతనికి చెప్పాడు. ఐతే మోషే, నేను నత్తివాడనన్నాడు. దేవుడు అతడికి వాగ్దానం చేశాడు. నిర్గమాకాండం 3:12. "అందుకు మోషే- నేను ఫరోయొద్దకు వెళ్ళుటకు, ఇశ్రాయెలీయులను ఐగుప్తులోనుండి తోడుకొని పోవుటకును ఎంతటివాడనని దేవునితో అనగా, ఆయన - నిశ్చయముగా నేను నీకు తోడైయుందును, నేను నిన్ను పంపితిననుటకు ఇది నీకు సూచన;..." ఇదే దేవుని యొక్క వాగ్దానం. మోషే ఫారో రాజు ముందు నిలబడాలి. ఫారో ముందు వాదించడం చాలా ప్రమాదం. ఆ కాలంలో మొత్తం లోకానికే రాజైన వాని ముందు మోషే మాట్లాడబోతున్నాడు. ఫరోను మించిన రాజులెవ్వరూ లోకంలో లేరు. మోషే చాలాకాలం నుండి గొర్రెల్ని మేకల్ని కాచుకుని బ్రతుకుతున్న గొర్రెల కాపరి. ఇప్పుడు ఫరో ముందు నిల్చుని నా ప్రజల్ని వదిలివెయ్యమనాలి. దేవుడు, "భయపడకు నేను నీకు తోడుగా ఉన్నానని చెప్పాడు.

ఈ కథ, ఇంతటితో ముగిసిపోలేదు. మోషే ఇశ్రాయెలీయుల్ని అరణ్యంలో నడిపించిన సంగతులు గుర్తున్నాయా? వారు సనుగుతున్నారు. వారు నిరంతరం అతడిని నిందిస్తూనే ఉన్నారు. దేవుడు, "నేను ప్రజల్ని నడిపిస్తాను. రాత్రి అగ్నిస్తంభాన్ని, పగలు మేఘస్తంభాన్ని ఉంచుతానని చెప్పాడు". దేవుడు మోషే కిచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చాడు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఊ. ప్రజలు ఒక సంగతి తెలుసుకోవాలి. ఈ కార్యక్రమాన్ని పలువురు క్రైస్తవులు చూస్తున్నారనుకుంటున్నాను. క్రీస్తు, సర్వలోకమునకు వెళ్లి శిష్యులను చేయమని ఆజ్ఞాపించాడనే సంగతి మీకు తెలుసు. అనగా లోకంలోకి వెళ్లి ప్రజలతోటి మాటాలాడాలి. ప్రజలతో మాట్లాడటం సులభమేనని కొందరంటారు. లేదు ఇది నాకు సులభమైన పని కాదు. క్రీస్తు ఆజ్ఞను గురించి మొదటి వినిన సందర్భంగుర్తున్నది. నేను తీర్మానం చేసుకోవాలి. నేను ఈ పనిని చెయ్యాలా? అప్పుడు నేను హైస్కూలులో

చదువుతున్నాను- నేను వెళ్లి ఈ సంగతులను చెబితే, నాతో పాటు ఉన్న మిత్రులనందరినీ, నా పరపతిని పోగొట్టుకొంటానని తలపోశాను. స్నేహితులు నన్ను గురించి ఏమనుకుంటారు? ఇలాంటి ఆలోచనలు దేవుడు నన్ను గద్దించగా, ఎలాంటి అడ్డంకులొచ్చినా వెళ్లి సువార్త ప్రకటిస్తున్నాను. ప్రజలకు సువార్త ప్రకటించేందుకు నా కెంత జ్ఞాన ముండాలనే సంగతి కూడా నాకు తెలియదు. ఐతే నేను ధైర్యంగా ఆమలుపు తిరిగి "దేవా! నేనీ పని చెయ్యాలని నీవు ఆశిస్తే తప్పక ప్రయత్నిస్తాను" అన్నాను.

మీకు జవాబు తెలియని ప్రశ్న అడిగితే మీరు ఏం చేస్తారని కొందరు అడుగుతారు. గతంలో నా పుస్తకాలపైన బైబిలును తీసుకెళ్ళేవాణ్ణి. ఆ బైబిలును చూసి "నీవు క్రైస్తవుడవా?" అని కొందరడిగేవారు. ఔననేవాణ్ణి, మీరు క్రైస్తవులా అంటే లేదనేవారు. నన్ను వేరే ఏదైనా ప్రశ్నించే వారు. ఆ రోజులలో నేను క్రీస్తును నా సొంత రక్షకునిగా అంగీకరించి, "దేవా! నీ శాక్షిగా బ్రతుకుతాను, ప్రజలతో మాట్లాడతాను" అన్నాను. పలుమార్లు వాళ్ళు ప్రశ్నలకు నాకు తెలియదని జవాబు చెప్పాల్సి వచ్చేది. వెంటనే నేను, "ఐతే ఒక సంగతి. ఈ రాత్రి ఇంట్లో బైబిలును తిరగేసి రేపు వచ్చి చెబుతా ననే వాణ్ణి". వాళ్ళు అలాగే ననేవాళ్ళు. బైబిల్లో అన్ని సంగతులు నాకు తెలుసుననివారు తలంచారు కదా? నేను ఇంటికి వెళ్లి, బైబిలులో ఆ సంగతులను జాగ్రత్తగా పరిశీలించి చూస్తూ, ఎంతో జ్ఞానాన్ని సంపాదించడం ప్రారంభించాను. మీరిలాగే నేర్చుకోవాలి. కృషిచేయాలి. ఎప్పుడో ఒకప్పుడు తప్పక జ్ఞానోదయం కలుగుతుంది. మొదట మీరు కృషిని ప్రారంభించాలి.

ప్రభువు చెయ్యమని చెప్పిన పనిని చేశానని సంగతి గుర్తున్నది దేవుడు నాతోటి ఏదో ఒక పనిని సక్రమంగా చెయ్యించగలడనె నమ్మకం నాకు లేదు. ఆయన చెప్పిన పనిని చేయగలనని నమ్మలేక పోయాను. ఈఇ కార్యక్రమంను చూస్తున్న ప్రేక్షకులారా! స్నేహితుల వద్దకు వెళ్లి యేసును గురించి మీరు చెప్పగలరనే సంగతిని నమ్మలేకున్నారు. దేవుడు ప్రమేయం కల్పించుకున్నవారికి సహాయపడతాడని మీరు వారికి

చెప్పలేకపోతున్నారు. ఈ అంశాన్ని గురించే మేము మాట్లాడబోతున్నాము. యేసు "మీకుతోడుంటాను" అన్నాడు. పరిశుద్ధాత్మ మనల్ని నిలదీస్తాడు. ఆయన మాట్లాడతాడు. ఆయన నిన్ను ఉపయోగించుకుంటాడు. నీకు సెమినరీలో చదివిన డిగ్రీ లేకపోవచ్చు. బైబిలు సమాచారం తెలిసి ఉండకపోవచ్చు. ఐనా ప్రారంభించాలి. మొదట వ్యక్తిగత సాక్ష్యాన్ని చెప్పాలి. ప్రజలతో వ్యక్తిగత సాక్ష్యాన్ని పంచుకోవాలి వారిలో వచ్చే మార్పులు చూసి విస్తుపోతారు.

ఈ కార్యక్రమాన్ని తిలకిస్తున్న ప్రక్షకులారా! ఇతరులకు సువార్త చెప్పేందుకు మీరు ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను. నిజమే, మీ వద్ద జవాబులు ఉండకపోవచ్చు జవాబుల్ని ఒక్కొక్క ముక్కగా జోడించడం ప్రారంభించండి. మీకు అన్ని విషయాలు తెలిసునని మీ స్నేహితులు తలంచారు. ఐతే, మీకున్న జ్ఞానాన్ని చూపినప్పుడు మీరు నజంగా ఆశ్చర్యపోతారు. దేవుడు మీలో చేసిన పనిని మొదట చెప్పండి. దీనికి మీరేదైనా జోడించి చెబుతారా?

డా. రోబ్బి గల్లాటే: ఊ . మీరు సరిగానే చెప్పారు. మనకు సెమినరీ విద్య అక్కరలేదు. మనవిశ్వాసాన్ని ఇతరుల్తో ఎలా పంచుకోవాలో నేర్చుకోడానికి బైబిలు కాలేజీకి వెళ్ళక్కర్లేదు. ప్రతి రోజు మనం ప్రజల్ని కలుసుకుంటూ ఉంటాం. కలిసి భోజనం చేస్తూ ఉంటాం. ప్రజలతో కలిసికాఫీ తాగుతాం కొన్ని స్థలాలకు వారితో తరుచుగా వెళ్తుంటాం. మనం ఎందుకీ విధంగా బ్రతుకుతున్నామో వారికి వివరించవచ్చు కదా! దేవున్నెందుకు ప్రమిస్తాం, మన జీవితంలో ఏంజరుగుతుందనేది చెప్పాలి.

చూడండి, నాకిప్పుడు డేవిడ్ లివింగ్స్టన్ కథ గుర్తుకు వస్తుంది. మనము, క్రైస్తవ జీవితం చాలా సులభమని కొన్ని సార్లు తలుస్తాం. అమెరికాలో ఈ జీవితం సులభమనుకుంటున్నారు, ఐతే పలువురు, సోదరులు, సోదరీలు క్రైస్తవ జీవితంలో అనేక కష్టాలను భరిస్తూ ఎన్నో ప్రయాసలను ఎదుర్కొంటున్నారు, ఈ కథ మన కెంతో

ప్రోత్సాహాన్నందిస్తుంది, జాన్. డేవిడ్ లివింగ్‌స్టన్ మిషనరీగా ఆఫ్రికా దేశానికి వెళ్ళాడు. ఆ దేశంలో మిషనరీలుగా పరిచర్య చేస్తున్న వారు ఎవరూ ఇతడికి తెలియదు. తన జీవితకాలంలో ఇతడు 29వేల మైళ్ళు ప్రయాణం చేసి సువార్త ప్రకటించాడు. ఒక సారి సింహపు దాడికి గురైయ్యాడు. దాడిలో సగం గ్రుడ్డివాడైపోయినా సేవ చేశాడు. స్వదేశంలో సహాయ పడిన వారు అతనిపైన తిరగబడ్డారు. అతని స్వంత సమాజంలోని వారే అతడిపై దాడి చేశారు. ఒక రోజున అతడు డైరీలో ఈ ఆశ్చర్య కరమైన మాటలను వ్రాసుకున్నాడు. "ప్రభువా, నన్ను ఎక్కడికైనా పంపించు. నువ్వు నాతో రావాలి. నాపై ఎంత బరువైనా మోపు, నన్ను ఆదుకో. నీ సేవకు నన్ను బంధించే బంధకాన్ని తప్ప మిగతా వాటినన్నిటినీ తెగగొట్టు" ఈ రోజు ఎందరు విశ్వాసులిలా చెప్పగలరని నేను తరచుగా ఆలోచిస్తుంటాను. "దేవా, నీ సేవకు నన్ను బంధించే బంధకాన్ని తప్ప మిగతా వాటినన్నిటిని తొలగించు".

స్కాట్లాండుకు తిరిగి వచ్చే అవకాశం లభించినప్పుడు అతడు గ్లాస్గో కళాశాలలో అతడు ప్రసంగించాడు. దేవుడు చేసిన అద్భుతాల్ని గురించి విద్యార్థులకు చెప్పాడు. అనేక కష్టాలతో శరీరమంతా కృషించి ఎంతో దీనంగా కనబడుతున్నాడు. అతడి శరీరంలో 27 రకాలైన వ్యాధులు ఉన్నాయి. సింహపు దాడిలో చిక్కినందున, చేయి నిర్జీవంగా వేలాడుతున్నది. అతడు వేదికపైకి నడిచి వచ్చిన విద్యార్థులతో చెప్పాడు "నేనెందుకిన్ని కష్టాలను భరించానని మీరు ఆలోచిస్తూ ఉండవచ్చు" ఆ తరువాత చెప్పాడు ప్రదేశంలో శ్రమలతో, బాధలలో ఒంటరిగా ఉన్నప్పుడు నన్ను కాపాడి ఆదరించినదేమిటో మీకు చెబుతున్నాను. యుగాసమాప్తివరకు మీకు తోడైయుంటానని యేసు ఇచ్చిన ఈ వాగ్దానాన్ని యేసు రెండు వేల ఏళ్ళ క్రితం శిష్యులకు ఇచ్చాడు. దానికోసం మనం నేడు కూడా అడగవచ్చును.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : రబ్బీ, నేను కూడా కెన్యా దేశానికి వెళ్లాను. దేవిడు లివింగ్స్టన్ నడిచిన అరణ్యమార్గాలలో నేను కూడా నడిచి వెళ్లాను ఆ అరణ్యాలలో సింహాల గర్జనలను స్వయంగా విన్నాను అలాంటి అరణ్యాలలోకి వెళ్లి, అక్కడి ప్రజల్ని కలిసి, 29 వేల మైళ్ళు నడవడానికి, క్రీస్తు సన్నిధి ప్రేరేపించిన విధానాన్ని చూసి నేను ఆశ్చర్యపోతున్నాను.

ఇప్పుడీ కార్యక్రమాన్ని చూస్తున్న ప్రజలకు ఒక సంగతి తెలుపుతున్నాను. ఈ కార్యక్రమాన్ని ఆఫ్రికాదేశాలలోను, తూర్పు దేశాలు, యూరపు లేదా ఇంకా మనకు తెలియని మారుమూల దేశాలలో దీనిని చూస్తున్న ప్రేక్షకులు, "అదంతా సరే, ఐతే నా సనగతి ఏమిటి? నేను దేవిడు లివింగ్స్టన్ను కాదుగదా" అని అడుగుతున్నారు. నిజమే దేవుడిచ్చిన ఈ వాగ్దానం వారికి కూడా వర్తిస్తుందని ఈ సందర్భంలో చెబుతున్నాను. యేసు,"యేసు, మీకు తోడుంటాను" అన్నాడు.

ఇప్పుడు చిన్న విరామం తీసుకుందాం. తిరిగి వచ్చిన తరువాత కొన్ని వ్యక్తిగత అనుభవాలను మీతోటి పంచుకోబోతున్నాము. ఐతే, సువార్త సేవలో క్రీస్తుపై ఆధారపడితేనే నిజమైన శక్తి లభిస్తుందనే అంశాన్ని కూడా చర్చించబోతున్నాము. దీన్ని గురించిన కొన్ని వాగ్దానాల్ని కూడా వివరిస్తాం చూస్తూనే ఉండండి. త్వరగా వచ్చేస్తాం.

*****

డా. జాస్ ఆంకర్ బర్గ్: : మంచిది. మళ్లీ వచ్చాం. మనం క్రీస్తు ఇచ్చిన మాహా ఆజ్ఞను గురించి రబ్బీ గల్లాటితో చర్చిస్తున్నాము. మనం మన సహోదరుల వద్దకు, మన స్నేహితుల వద్దకు వెళ్లి వారితో సువార్తను పంచుకున్నప్పుడు, వారిని శిష్యులను చేసినప్పుడు, మనకు తోడుగా ఉంటానని యేసు క్రీస్తు వాగ్దానం

చేశాడు. Ph.D లు సంపాదించిన వాళ్ళతోనే కాదు, సెమినరీలో చదివిన వాళ్ళతోనే కాదు పాస్టర్లు మాత్రమే కాదు. సువార్త సేవకు వెళ్ళే అందర్నీ ఉద్దేశించి చెప్పాడు. యేసు మీకు సహాయపడతాడనే అంశాన్ని నొక్కిచెప్పాలనుకుంటున్నాను. రబ్బీ, వాక్యాదారంగా దీన్ని వివరించండి. ఆ తర్వాత వ్యక్తిగత అనుభవాలను పరిశీలిద్దాం.

డా. రోబ్బీ గల్లాటే: ఊ. జాస్, ఇదంతా మన వ్యక్తిగత సామర్థ్యం పైన ఆధారపడి ఉండదని గ్రహించాలి. క్రీస్తుకు సమర్పించుకోడంపైనే ఆధారపడుతుంది. దేవుడు సమర్ధులను పిలువడు, పిలిచి సమర్థుల్ని చేస్తాడు. దీనికోసమే మనం వెతుకుతున్నాం. సువార్త సేవకు వెళ్ళడానికి ఇష్టపడేవారికోసం వెతుకుతున్నాం. రోజంతా ఇంట్లో కూర్చుని దీన్ని గురించి ఆలోచిస్తుండే సోమరులకు ఈ వాగ్దానాలు అన్వయించవు. వీటిని మనం జీవితంలో అభ్యసించాలి.

ఐతే ఇక్కడొక ప్రశ్న ఉన్నది. విశ్వాసి జీవితంలో ఇది యేవిధంగా జరుగుతుంది? సహోదరుడు టిమ్, నా ఉపాధ్యాయుడు, నన్ను ఒక రోజు ప్రక్కకు పిలిచి నాతో ఇలా చెప్పాడు. "క్రైస్తవ జీవితం సులభంగా ఉంటుంది, లేదా ఆసాధ్యమౌతుంది. నీ స్వశక్తితో దేనిని సాధించాలంటే ఇది అసాధ్యమౌతుంది. క్రీస్తును నీలోను, నీ ద్వారాను పనిచేసేందుకు అనుమతినిస్తే మరింత సులభమౌతుంది". ఈ సూత్రాన్ని 'క్రీస్తు జీవం' అని చెబుతున్నారు, లేఖనం మొత్తంలో ఇది కనబడుతున్నది. ఇది విశ్వాసులకు ప్రోత్సాహాన్నిస్తుంది. ఎందుకంటే ఈ పనిని చేస్తున్నాడని గ్రహించాం.

2 కొరింథీ 4:7 లో వచనాన్ని వినండి. "అయినను ఆ బలాధిక్యము మా మూలమైనది కాక దేవునిదై యుండునట్లు మంటి ఘటములలో ఈ ఐశ్వర్యము మీకు కలదు". అని పౌలు చెప్పాడు. మనం కాదు గాని మనలో పని చేస్తున్న దైవాత్మయే దీనికి కారణ మన్నాడు. పౌలు తన వ్యక్తిగత పరిచర్య ప్రకటనలో మరొకసారి

ఇదే మాటను చెబుతున్నాడు. కొలస్సి 1:27-29 వచనాలు పౌలు పరిచర్య ప్రకటనగా ఉన్నాయి. "అన్యజనులలో ఈ మర్మముయొక్క మహిమైశ్వర్యము ఎట్టిదో అది, అనగా మీయందున్న క్రీస్తు, మహిమ నిరీక్షణయై యున్నాడను సంగతిని దేవుడు తన పరిశుద్ధులకు తెలియపరచగోరి యిప్పుడు ఆ మర్మమును వారికి బయలుపరచెను. ప్రతి మనుష్యుని క్రీస్తునందుసంపూర్ణునిగా చేసి ఆయనయెదుట నిలువబెట్టవలెనని,... ప్రతి మనుష్యునికి బోధించుచు, ఆయనను ప్రకటించుచున్నాము". పౌలా, ఈ పనినెలా చేస్తాను? అందుకోసం, నాలో కార్యసిద్ధిని కలిగించే ఆయన క్రియా శక్తిని బట్టి నేను ప్రయాసపడుచున్నాను. పౌలు తన పనిని వివరించాడు. "నేను పనిచేస్తున్నాను, ఐతే నిజంగా తెర వెనుక యేసు క్రీస్తు నాలో ఎలా పనిచేస్తున్నాడు, నా మూలంగా పనిచేస్తున్నాడు".

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : నాకు ఈ మాట నచ్చింది. ప్రయాసపడుతున్నాడు. సరే, అతడు ప్రయాసపడుతున్నాడు. మీరు తగిన కృషిచెయ్యాలి. తరచుగా మీరు ప్రజలకు బాధించడానికి ముందుగా, బైబిలును ధ్యానించాలి. ఐతే ముఖ్యంగా మీకున్న జ్ఞానంగాని, మా అధ్యయనాలు గాని దీనికి ఎంత మాత్రం సహాయపడలేవు. క్రీస్తు మీకు ఇచ్చే శక్తియే ఇక్కడ సహాయపడుతుంది. మీరు ఎవరి వద్దకైనా వెళ్లి వారికి సువార్తను చెప్పాలంటే, దానికి ముందుగా కొంత సిద్ధపడి వెళ్ళాలి. చెప్పాల్సిన సంగతుల్ని మొదటే తెలుసుకోవాలి. ఐతే వాస్తవానికి, దీనికి నేపద్యంలో, వారి వద్దకు వెళ్లి బోధిస్తే, క్రీస్తు మాటల్లోకి శక్తిని తీసుకు వచ్చి, మీకు అసాధ్యమనిపించే రీతిలో వాటిని వాడుకోగలడు.

**డా. రోబ్బి గల్లాటే:** నిజమే. పౌలు ఇదే అంశాన్ని ఫిలిప్పిలోను, ఎఫేస్సిలోను కూడా చెప్పాడు. ఫిలిప్పి 2:12. "కాగా నా ప్రియులారా, మీరెల్లప్పుడును విధేయులైయున్న ప్రకారము, నీ యెదుట ఉన్నప్పుడు మాత్రమే కాక మరి యెక్కువగా నేను మీతో లేని యీ కాలమందును",- ఇది ముఖ్యాంశం - "భయముతోను వణుకుతోను మీ

సొంతరక్షణను కొనసాగించుకొనుడి". పౌలా, మేము ఈ పనిని ఎలా చెయ్యాలి? మీరు ఇచ్ఛయించుటకు, కార్యసిద్ధి కలుగజేసికొనుటకు, మీలో  కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే".

డా. జాస్ ఆంకర్ బర్గ్:     : ఏమని చెబుతున్నాడంటే, చెయ్యాలనే ఇచ్చను దేవుడు కలిగిస్తాడు. చేయడం మీ వంతు.

డా. రోబ్బి గల్లాటే:  నిజమే.

డా. జాస్ ఆంకర్ బర్గ్:     : ఔనా? మీరు లోకంలోకెల్లాలి. వాడాలి. ఐతే ఆ తరవాత వచనంలో గమనించి చూస్తే, ఇచ్ఛయించి పని చేయుటకు దేవుడే కోరికనిస్తాడు. పాపులను రక్షించాలనే కోరిక. ప్రజలను కలుసు కోవాలనే కోరిక ... ఆయన కోరిక వచ్చినప్పుడు, నీవా పనినిచేస్తే, చేసేందుకు సామర్ధ్యాన్ని ఇస్తాడు కోరి పనిచేయిస్తాడు. కార్య సిద్ధి అనగా ఆపని చేసేందుకు సామార్ధ్యం. మరలా చెబుతున్నాను మీరు దేనికై కృషి చెయ్యాలి. దేవుడిచ్చిన ఈ వాగ్దానాలు అబద్ధాలు కావని మనం పనిని ప్రారంభిస్తే ఆయన మనకు సామర్ధ్యానిస్తాడని ఇక్కడ ముఖ్యంగా తెలుసు కోవాలి.

డా. రోబ్బి గల్లాటే:  ఊ . ఇప్పుడు ఎఫెస్సి 2:8 జ్ఞాపకం వస్తున్నది. రక్షణను గురించిన గొప్ప వాక్యం ఇది. ఐతే పలువురు తొమ్మిదో వచనంలో ఆగిపోతారు. "మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వారమే. అది క్రియల వలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయ పద వీలులేదు".  10 వచనం. "సత్క్రియలు చేయుటకై మనము క్రీస్తు యేసునందు సృష్టించబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము". ఇది బంకమన్నుతో పాత్రల్ని చేస్తున్న కుమ్మరిని పోలినది. విశ్వాసులమైన మనలో దేవుడు క్రియ చేస్తాడని మనకు పనులను అప్పగిస్తాడని ఈ వాక్యమ

తెలుపుతున్నది. ఎఫెసీ రెండులో మనం దీన్ని చూశాము. ఎఫెసీ 3:20 చూడండి "మనలో కార్య సాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నిటికంటెను, ఊహించువాటన్నిటికంటెను అత్యధికముగా చేయ శక్తిగల దేవునికి, ... సంఘములో తరతరములు సదాకాలము మహిమ కలుగునుగాక!". పౌలు లేఖనంలో దీనిని గురించి పలుమార్లు వివరించాడు.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : రబ్బీ, ఈ వచనాలు నాకు ఎంతగానో నచ్చాయి. ఐతే ప్రజలు వచనాల్ని వింటారు గాని, ఆ అవచనాల ప్రకారం జీవితంలో ఎన్నడునడువరు. వాళ్ళను నేను రంగంలోకి దింపాలని ఆశిస్తున్నాను సరేనా? దేవుని వాగ్దానాలను నీవే నమ్మకుండా ఉన్నప్పుడు నీవే పొలంలోకి వెళ్లి సువార్తను ఏవిధంగా ప్రకటించగలవు. వీటి ప్రకారం బ్రతకాలని మీకు ఎలా తోచింది? అప్పుడు ఏం జరిగింది?

డా. రోబ్బీ గల్లాటే: ఊ. నూతన విశ్వాసినైన నాకు ప్రభువును గురించి ఎక్కువగా తెలియదు. విశ్వాసంలోకి వచ్చిన ఐదు నెలల తర్వాత బైబిలు చదవడం ప్రారంభించాను. నేను సెమినరీలో చదవలేదు. నాకు బైబిలు డిగ్రీకూడా లేదు. దేవుని గురించి సరిగా తెలియదు. ఐతే ఆయనలో సంతోషించేవాడిని. శుక్రవారంరాత్రి. కొందరు స్నేహితులతో కలిసి నేను ఒక పనిచేస్తుండేవాడిని. రాత్రిళ్ళు మేము సినిమాలకు హోటళ్లకు వెల్లము. శుక్రవారం రాత్రి దాదాపు 45 నిమిషాలు ప్రార్ధనలో గడిపేవాళ్ళం, నేలపై బోర్లా పడుకుని దేవుని ఎదుట ప్రార్థించేవాళ్లం. దేవా, నీ గురించి చెప్పడానికి తలుపులు తెరవమని ప్రార్థించడం, చాలా తీవ్రవాద ప్రార్ధనలా ఉండేది. కార్లో ఊరంతా తిరుగుతుండే వాళ్లం. అతడికి దేవుని గురించి చెప్పాలని నా స్నేహితుడు ఎవర్నో చూపించేవాడు. వెంటనే మేము కారును రోడ్డు ప్రక్కన ఆపి, అందరం కారుదిగి వెలుపలికివచ్చి, మీకు క్రీస్తును గురించి చెప్పమని దేవుడు సమీపించాడనేవాళ్లం. జాన్, ఆ ఊళ్లో కార్లను Parking చేసే స్థలాలలో ఎన్ని సార్లు ప్రజల్ని ప్రభువు వద్దకు నడిపించామో చెప్పలేము. ఇది ఆసక్తికరం, ఎందుకంటే వాళ్ళలో కొందరు నేను ఆత్మహత్య

చేసుకోడానికి వెళ్లబోతున్నామనే వాళ్ళు, భార్యను మోసగించేందుకు వేల్తున్నామనడం, లేదా , విడాకులు ఇద్దామని ఆలోచించాను దేవుడే మిమ్మల్ని పంపించాడనడం. ఇదంతా మా సామర్థ్యాన్ని బట్టి జరగటంలేదని మాకు తెలుసు. ఐతే, క్రీస్తు మా జీవితాలలో ఇచ్చిన పిలుపుకు లోబడి అలా పనిచేశాము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఇదే అంశానికి సంబంధించి, ప్రార్ధనా కూడిక జరుగుతున్న ఇంటిని వెతుకుతూ తిరిగి వ్యక్తిని గురించి మీరు నాకు చెప్పారు. ఆ కథనిప్పుడు చెప్పండి.

**డా. రోబ్బీ గల్లాటే:** ఊ. మేము వీధుల్లో తిరుగుతూ క్రీస్తును గురించి ప్రకటిస్తుండేవాళ్లం. ఆ తర్వాత ఒక హోటల్లో భోజనం చేసేవాళ్ళం. ఆ హోటలు యజమాని ఇటీవలే తాగుడుమానేసిన వ్యక్తి, అతడికి మేము క్రీస్తును గురించి చెప్పేవాళ్ళం. మా ప్రార్ధన కూడికకు, చర్చి ఆరాధనలకు రమ్మని పిలిచేవాళ్ళం. అతడు మాత్రం ఎప్పుడూ, "Thanks, నేను ఆ ప్రార్ధనలకు రాను. క్రీస్తు కావాలనిపిస్తే చెబుతాననేవాడు. ఒక ఉదయం మేము ప్రార్ధన చేస్తుండగా- ప్రతి రోజు ఉదయం 5 నుండి 7 వరకు మేము తప్పక ప్రార్ధించేవాళ్లం- ఒక ఉదయం అలా ప్రార్ధిస్తున్నప్పుడు, మేము ప్రార్ధిస్తున్న ఆ ఇంటిలోనికి ఎవరో తలుపు తెరుచుకుని వచ్చి, ప్రార్ధన చేస్తున్న నా ప్రక్కన కూర్చున్నట్లనిపించింది. అతడు మాతో పాటు ప్రార్ధన చేసే వ్యక్తుల్లో ఒకరనుకుని నేను కళ్ళు తెరువకుండా ప్రార్ధించసాగాను".

కొంత సేపైనా తర్వాత, నేను ప్రార్ధన ముగించి నేను కళ్ళు తెరిచిచూడగా అతడు హోటలు యజమాని. ఈ ఉదయాన మా ప్రార్ధన గృహాన్ని వెతికి పట్టుకున్నాడు మీరెలా ఈ ఇంటిని కనుగొన్నారని అడిగాము. "గత రాత్రి నా భార్యను వదిలివెసుఇ విడాకులు తీసుకుని వెళ్లిపోదామని పించిందని". చెప్పాడు. ఈ ఉదయాన్నే నిద్రలేచి మీరెక్కడ ప్రార్ధిస్తున్నారో ఆ స్థలాన్ని కనిపెట్టాలని నిర్ణయించుకున్నానన్నాడు. అతనికి మా వీధి పేరు మాత్రమే

తెలుసునని చెప్పాడు. వీధిలో వెనక్కు ముందుకు తోలుకెల్తున్నాడట తర్వాత కారు దిగాడు. మా యింటి తలుపు వద్దకొచ్చాడు. ప్రార్ధనా గృహం ఇదేననిపించిందన్నాడు. ఇంటి తలుపు ఆపిన చెయ్యి పెట్టగానే, లోపల ప్రజలు ప్రార్ధిస్తున్న స్వరాల్ని విన్నాడు. మళ్లీకారువద్ధకెల్లాడు. వీళ్ళందరికీ పిచ్చి పట్టిందనుకున్నాడు. ఐతే దేవుడతడిని వెల్లనియ్యలేదు. మళ్లీ కారులోనుండి దిగి ప్రార్ధన గ్రుహంలోనికి నడిచి కూర్చుని, "నేను ఉండవలసినది ఇక్కడేనన్నాడు. జాస్, మేము అతడిని రక్షణలోకి నడిపించాము, దేవుడు మమ్మల్ని వాడుకోవడం వల్లనే ఇది జరిగింది".

కనుక, యేసు మాతో ఉన్నాడని అని మేము ప్రశ్నించడం లేదు. యేసు మాతో ఉన్నాడని వాక్యం చెబుతున్నది. ఈ పరిచర్యను కొనసాగించి పూర్తి చేయడానికి మాకు శక్తి ఉన్నదా అని ప్రశ్నించడం లేదు. మనకు శక్తి ఉన్నది. యేసు మనకు శక్తి నిచ్చాడు. కనుక ఇప్పుడు మనల్ని మనం "యేసు క్రీస్తు మనకు చాలునా?" యేసూ, నీవు చెప్పిన చోటుకు నేను వెల్ల గలనా? అని మనలను మనం ప్రశ్నించుకోవాలి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఊ. ప్రియులారా! మిమ్మల్ని మరల ప్రోత్సహిస్తున్నాను. బైబిలు బోధకుల ముందు కూర్చుని వారి బోధలను వినడం ఎలా గుంటుందో నాకు బాగా తెలుసు. ఐతే, సువార్త బోధలప్రకారం మీరు నడిస్తే, మీ జీవితం మెరుగుపడుతుందని గ్రహించగలరని ఆశిస్తున్నాను. అది జీవితాన్ని మార్చివేసేస్తుంది. దేవుని చిత్తం ఈ వాక్యంలోనే ఉన్నది. యేసు క్రీస్తూ మనకిచ్చిన ముఖ్యమైన ఆజ్ఞ ఇదే. మీరు వాక్యానుసారంగా జాగ్రత్తగా నడుచుకుంటే, మీ జీవితం మేలు కరంగా మీరిపోతుంది. యేసు మీతోటి ఉంటానన్నాడు.

**సరే, వచ్చే వారం మరొక అంశాన్ని చర్చించబోతున్నాము. ఆజ్ఞనుపాటించకుంటే? సమస్తలోకానికి వెళ్లి శిష్యులను చేయమని యేసు ఇచ్చిన మాహా ఆజ్ఞను క్రైస్తవులు పాటించకపోతే ఏమి జరుగుతుంది? దానిని గురించి మనం చర్చించబోతున్నాం తప్పక చూడండి.**

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**


**ద జాన్ ఆంకర్ బర్గ్ షో**

**పోస్ట్ బాక్స్ 8977**

**చట్టనూగా, TN 37414 అమెరికా.**

**మా వెబ్ సైట్: JAshow.org**